విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి చెందేలా పనిచేద్దాం : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లా అభివృద్ధికి కలిసి పని చేద్దామని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులతో అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా వివిధ శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బందితో కలిసి ఆదివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు జగనన్న లేఔట్ల అభివృద్ధి, గృహ నిర్మాణం, రీ సర్వే, గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం, గ్రామదర్శిని తదితర కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలుచేసి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు కలిసి పని చేద్దామని తనను కలిసిన అధికారులతో అన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు, ముడా విసి బి శివ నారాయణ రెడ్డి, గ్రామ విడి జీవి సూర్యనారాయణ డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి ఏడి సర్వే గోపాల్ రాజ్, డీఎం సివిల్ సప్లై శ్రీధర్, జిల్లా సీఈఓ జె శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు, డిఎస్ఓ వి పార్వతి, తదితర జిల్లా అధికారులు, మండల తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మీడియా ప్రతినిధులు కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జన్ను రాఘవరావు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గన్నవరం : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం గన్నవరం మండల శాఖ 2023 డైరీ క్యాలెండర్, వాల్ క్యాలెండర్లను ఎంపీపీ అనగాని రవి మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. గన్నవరం మండల శాఖ మండల పరిషత్ అధ్యక్షులను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవరపల్లి విద్యాసాగర్ మాట్లాడుతూ మండల పరిషత్ పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. అనగాని రవి అనేక పాఠశాలలకు మరుగుదొడ్లు కిచెన్ షెడ్లులు మండల పరిషత్ నిధుల నుండి నిర్మించారన్నారు.

చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుడివాడ : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ పెదన మున్సిపల్ వైస్ చైర్మన్ బల్ల జోగ్యా రావు సొసైటీ పెద్ది కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు కోలాటి నారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆవిష్కరించారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లలమర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేతపై విధించిన జీఎస్టీ పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో ఏపీ చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు కట్టా హేమ సుందరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు కోట గంగయ్య, మెట్ల గోపి ప్రసాద్, కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘ కార్యదర్శి భూషణం బాలసుబ్రహ్మణ్యం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బల గుర్నాధరావు, సీపీఐ మండల కార్యదర్శి తుమ్మ చిన్నకొండయ్య చేనేత కార్మికులు పాల్గొన్నారు.

యువతకు అమెరికాలో చదువులకు చేయూత : ఆనంద్

విశాలాంధ్ర-మచిలీపట్నం : అమెరికాలో ఏర్పాటు చేసిన సిలికాన్ ఆంధ్ర యూనివర్సిటీలో మచిలీపట్నం పరిసర ప్రాంతంలో యువతకు ఎం.ఎస్. కోర్సుల కోసం చేయూత అందిస్తానని ప్రవాస కూచిభట్ల ఆనంద్ అన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన పలు ప్రముఖుల మేధావుల సంయుక్త సమావేశంలో కూచిభట్ల ఆనంద్ మాట్లాడుతూ జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం అభివృద్ధికి నోచుకోకపోవటం బాధాకరమని, బందరు అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానని తెలియజేశారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడమే తన ఉద్దేశం అని ఆయన తెలియజేశారు. కంప్యూటర్ ఉద్యోగాలు సాధించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, ప్రముఖ న్యాయవాదులు లంకి శెట్టి బాలాజీ, బొప్పరాతుల మల్లికార్జున ప్రసాద్, బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ, మామిడి మురళీకృష్ణ, వేమూరి రామకృష్ణారావు, పి.వి. ఫణి కుమార్, నిమ్మ సత్య ప్రకాష్, సింగరాజు గోవర్ధనరావు, సామా లక్ష్మీ కాంతారావు, ఎన్నారై జొన్నలగడ్డ కాంత్, జొన్నలగడ్డ హనుమకుమార్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, సింగరాజు కళ్యాణి, ఉప్పుల్లి శారద, జి ఉషా కాంతి, అన్నం బొట్ల బ్రహ్మానంద శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆర్టీసీ కార్మికుల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏఐటీయూసీ జెండాను ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి రాజేష్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లింగం ఫిలిప్పు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ఉద్యోగ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిత్యం పోరాడుతుందన్నారు. ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికులను కార్పొరేట్ యజమానులకు కట్టు బానిసలుగా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టడానికి అందరూ ఐక్యఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ సెక్రెటరీ వైవిరావు, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు బెల్లంకొండ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఒంటిపులి లక్ష్మణరావు, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు మోదుమూరి నాగరాజు, ఆర్టీసీ కార్గో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఈ దుర్గారావు, శ్రీను, వెంకటేశ్, కార్మిక సంఘాల ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈ నూతన సంవత్సరం తొలి రోజునే విషాదాలతో మొదలైంది. ఉద్యోగరీత్యా ఎంతో భవిష్యత్తు ఉన్న గంజాల నాంచారయ్య హెడ్ కానిస్టేబుల్‌గా పోలీస్ కమ్యూనికేషన్‌లో ట్రైనింగ్ తీసుకుంటూ విధులు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి బైపాస్ రోడ్డుపై ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా కుక్క వాహనానికి అడ్డు రావడంతో దానిని తప్పించబోయి పక్కన ఉన్న డివైడర్‌ని ఢీకొని రక్తం మడుగులో ఉండగా చూసిన స్థానికులు హుటాహుటిన కృష్ణా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందాడు దీంతో పోలీసులు చాలా బాధాకరమైన విషయం మని గంజాల నాంచారయ్యకు ఎంతో భవిష్యత్తు ఉందని పోలీసు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒంటి గంటలకు 2022 పురస్కరించుకొని స్నేహితులతో మద్యాన్ని సేవించి అనుమాన స్థితిలో మృతి చెందినట్లు మృతుడు ఓడుగు శ్రీనివాసరావు(20) గుర్తించారు. ఇతను నిరంతరం తాగుడికి బానిసై, సంఘటన స్థలంలో వాటర్ ట్యాంక్ పై నుంచి క్రిందకి పడి మృతి చెంది ఉంటారని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన కొడాలి నాని

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం జగనన్న పెన్షన్లు పొందిన లబ్ధిదారులకు పెన్షన్లను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలనే సీఎం జగన్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.జె సంపత్‌కుమార్, రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, పాలడుగు రాంప్రసాద్, మదాసు వెంకటలక్ష్మీ, చింతల భాస్కర్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కూచిపూడిలో...

మొవ్వమండలంలో కన్వీనర్ పర్యవేక్షణలో వలంటీర్లు ఆదివారం పింఛన్లు పంపిణీ చేశారు. పెదపూడి వలంటీర్లు పెదపూడి సర్పంచ్ తాతా రఘు, యద్దనపూడి సర్పంచ్ వాకా బాలకృష్ణ, వైస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు పర్యవేక్షణలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్‌ఎస్‌ఆర్ అంజనేయులు ఆధ్వర్యంలో కన్వీనర్ కందుల రంగబాబు, తాతా రాముడు, సోడా బత్తిన పర్యవేక్షణలో వేదనేయా 699 మందికి పింఛన్లు ఇచ్చారు.

ఎస్టీయూ డైరీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు ఎమ్మెల్యే కైలేఅనిల్ కుమార్ ఆదివారం ఎస్టీయూ ఉపాధ్యాయ డైరీలు, సి.ఎల్. పాస్స్, క్యాలెండర్లు, స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో మొవ్వమండల అధ్యక్షులు ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వై రమణ కుమార్, పమిడిముక్కల మండల అధ్యక్షులు డి.కోటయ్య పాటు కృష్ణాజిల్లా ఫైనాన్స్ సెక్రెటరీ కొంతముద్రాపు శ్రావు, కృష్ణా జిల్లా కార్యదర్శి పి గోపాలకృష్ణ, సీనియర్ ఉపాధ్యాయులు గండ్రపు సీనయ్య పాల్గొన్నారు. మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర, ఎం.ఈ.ఓ. ఎం శివ శంకర్‌రావులను అభినందించారు.

ఆర్థిక సాయం అందించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం భట్ల పెనుమర్రు గ్రామం దళిత వాడలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్, పామర్రు నియోజకవర్గ కన్వీనర్ వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు ఆర్థిక సహాయాన్ని ఆదివారం కూచిపూడి గ్రామ శాఖ అధ్యక్షుడు వీరంకి కులశేఖర్ అందజేశారు. ఆ గ్రామంలో జుజ్జువరపు జయరాజు, మరియమ్మ దంపతులు అనారోగ్యంతో చనిపోగా వారి కుమార్తెలైన జుజ్జువరపు హనీ, జుజ్జువరపు స్వీటీలకు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. జుజ్జువరపు రాజకుమార్, ఈదే నాని, మేళ్ళ నాని తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పమిడిముక్కల : జబీవల పెనుమత్స దళితవాడలో రోడ్డు ప్రమాదంలో మరణించిన జుజ్జువరపు కోటయ్య కుమార్తెకు డా., మొవ్వ సునీల్ చదువు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. ఆదివారం సదరు గ్రామంలో మొవ్వ నాగభూషణం వెంకటరత్నం ల జ్ఞాపకార్థం వారి మనవడు డాక్టర్ మొవ్వ సునీల్ జి. పైస్ జె.హాసిని లకు చదువు నిమిత్తం ఐదు వేల రూపాయలు గ్రామ పెద్ద మొవ్వ రాము ద్వారా అందించారు. ఈ సందర్భంగా మొవ్వ రాము మాట్లాడుతూ మా గ్రామంలో ఉన్నత చదువులలో నైపుణ్యం చూపించిన వారికి ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని పలు చర్చిలలో క్రైస్తవులకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మొవ్వా కోటేశ్వరరావు పాస్టర్లు దేవానందం ప్రేమానందం సుధాకర్ పాల్ జె నాగేశ్వరరావు పాగోలు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రికి జాతీయస్థాయి సిల్వర్ మెడల్

విశాలాంధ్ర-అవనిగడ్డ : జాతీయస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన నాగిడి గాయత్రి ని ఆదివారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సత్కరించారు. నాగాయలంక వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొంది కయాకింగ్ కెనోయింగ్ లో జాతీయ స్థాయి పోటీలు 28,29 న భోపాల్ లో జరిగాయి.. ఖేలో ఇండియా లో భాగంగా ఈ జనవరి 30 నుండి జరగనున్న జాతీయ పోటీలలో సైతం ఈ పాప పోటీ చేస్తోంది.. ఈ పాపతో పాటు నాగాయలంక నుండి నాగిడి భార్గవి కూడా ఎంపిక అయింది వీరిని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ సత్కరించారు. యువ నేత మండలి వెంకట్ రామ్ (రాజా) తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ బాలవర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించండి-బుద్ధ ప్రసాద్

విశాలాంధ్ర-అవనిగడ్డ : యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలను ప్రోత్సహించాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పిలుపునిచ్చారు. టిడిపి యువ నేత మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడల్ మైనార్టీ నేత మురాద్ భేగ్ ఆర్థిక సహకారంతో పాత ఎడ్లంక గ్రామానికి చెందిన జూనియర్ అంబేద్కర్ యూత్ సభ్యులకు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండలి చేతులమీదుగా క్రికెట్ కిట్ ను అందించారు. కార్యక్రమంలో యువ నేత మండలి వెంకట్రామ్ (రాజా), మాల మహానాడు అధ్యక్షుడు దోవా గోవర్ధన్, ముస్లిం నాయకులు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

pnb Housing
Finance Limited
Ghar Ki Baat

అనుబంధం-4-ఎ- స్థిర ఆస్తి(లు) యొక్క ఇ-వేలం బహిరంగ అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

నమోదిత కార్యాలయం:- 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ - 110001, ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం.39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయ జ్యువెలర్స్ పైన, ఎంజి రోడ్, విజయవాడ-520010

[illegible]

క్ర. సం.	లోన్ నం., రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు(లు) చట్టపరమైన వారసుల పేరు	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	స్వాధీనత స్వభావం	తనఖాపెట్టిన ఆస్తుల వివరాలు	రిజర్వ్ ధర (ఆర్పీ)	ఇఎండి (ఆర్పీలో 10%)	బిడ్ సమర్పణకు చివరి తేదీ	బిడ్ పెంపుదల రేటు	తనిఖీ తేదీ & సమయం	వేలం తేదీ & సమయం	తెలిసిన రుణభారాలు/కోర్టు కేసు ఏదైనా ఉంటే
1	NHL/VJWD/0217/358022 [illegible]	రూ. 54,469,448.73 & 16-09-2019	భౌతిక	[illegible]	37,350,000.00	3,735,000.00	23-01-2023 సమయం: ఉ. 10.00 నుండి సా.5.30	రూ. 1 లక్ష	09-01-2023 సమయం: ఉ.11గం. నుండి సా.5.00 గం.ల	25-01-2023 సమయం: ఉ.11గం. నుండి మ.2.30 గం.ల	నిల్
2	HOU/VJWD/1016/321784 [illegible]	రూ. 2,490,234.88 & 16-09-2019	భౌతిక	[illegible]	1,887,300.00	188,730.00	23-01-2023 సమయం: ఉ. 10.00 నుండి సా.5.30	రూ. 50 వేలు	09-01-2023 సమయం: ఉ.11గం. నుండి సా.5.00 గం.ల	25-01-2023 సమయం: ఉ.11గం. నుండి మ.2.30 గం.ల	నిల్
3	NHL/VJWD/0818/542192 [illegible]	రూ. 18,037,495.76 & 17-12-2019	భౌతిక	[illegible]	15,778,800.00	1,577,880.00	23-01-2023 సమయం: ఉ. 10.00 నుండి సా.5.30	రూ. 1 లక్ష	09-01-2023 సమయం: ఉ.11గం. నుండి సా.5.00 గం.ల	25-01-2023 సమయం: ఉ.11గం. నుండి మ.2.30 గం.ల	నిల్
4	NHL/GNTR/0319/668628 [illegible]	రూ. 7,274,631.79 & 08-04-2021	భౌతిక	[illegible]	7,389,500.00	738,950.00	14-02-2023 సమయం: ఉ. 10.00 నుండి సా.5.30	రూ. 50 వేలు	06-02-2022 సమయం: ఉ.11గం. నుండి సా.5.00 గం.ల	16-02-2023 సమయం: ఉ.11గం. నుండి మ.2.30 గం.ల	నిల్
5	HOU/GNTR/1219/764734 [illegible]	రూ. 3,166,307.47 & 29-05-2021	భౌతిక	[illegible]	2,986,283.00	298,627.00	14-02-2023 సమయం: ఉ. 10.00 నుండి సా.5.30	రూ. 50 వేలు	06-02-2022 సమయం: ఉ.11గం. నుండి సా.5.00 గం.ల	16-02-2023 సమయం: ఉ.11గం. నుండి మ.2.30 గం.ల	నిల్

[illegible]

తేదీ: 02.01.2023, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐవీఎం ఆధ్వర్యంలో వస్త్రాలు, రగ్గులు పంపిణీ

విశాలాంధ్ర-చల్లపల్లి : నూతన సంవత్సరం సందర్భంగా చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో పేదలకు నూతన వస్త్రాలు, రగ్గులు పంపిణీ చేశారు. నడకుదురు శివారు పాత నడకుదురు చర్చిలో ఐవీఎం డైరెక్టర్ డా. వేమువల్లి సురేష్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనలు చేశారు. పురిటిగడ్డలోని గోల్డెన్ క్యాండిల్ చర్చిలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనలు చేసి విశ్వాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 50 మంది పేదలకు వస్త్రాలు, రగ్గులు అందజేశారు. 2023 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎం ప్రతినిధులు రోజా, విజయ, స్విత్రాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు తోడుగా మేమున్నాం

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో ఆంధ్రుల అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ ఆశీస్సులతో మేమున్నాం సేవా సంస్థ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ దగ్గరలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్క్ ముందు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పాద చారులకు, అభాగ్యులకు, నిరుపేద వృద్ధులకు, 200 మందికి ఉచిత భోజనాలు, వెజ్ బిర్యానీ, మరియు కమ్మనైన అంబ్లి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా (బందరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం) పరిపాలన అధికారి నెల్సన్ పాల్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వీజం. శ్రీనివాస్, సింగరాజు శ్రీనివాసరావు, ప్రకాష్ రావు,మేకల. కిషోర్ నాంచారమ్మ, గాయత్రి, పవన్ కళ్యాణ్, నరసింహారావు, మరియు వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానం మీడియా ప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా గుత్తికొండ శ్రీరాజబాబు

విశాలాంధ్ర-గుడివాడ : కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా గుడివాడకు చెందిన గుత్తికొండ శ్రీరాజబాబు నియమితులు కావడం పార్టీ బలోపేతం అవుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని వెంకటకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాసరావు రిజల్యూ అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులైన రాజబాబును మచిలీపట్నం జిల్లా బిజెపి అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు రాజబాబు నియామకం పట్ల ఆ పార్టీ జిల్లా నాయకులు సూరి లక్ష్మీనారాయణగాంధీ, పట్టణ అధ్యక్షుడు అంగిరేకుల సతీష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

అధికారులు, సిబ్బంది కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రైల్వే అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఉండటంతో డివిజనల్ కార్యాలయం, రైల్వేస్టేషన్ ఆదివారం పండుగ వాతావరణం నెలకొంది. డివిజనల్ కార్యాలయంలో ఉన్నతాధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వారి కార్యాలయాల ముందు అన్ని బ్రాంచ్‌ల ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్పీఎఫ్ సిఐ డి.చంద్రశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి ముఖ్యమైన అధికారులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. ముఖ్యంగా జీఆర్పీ సిఐ కె.శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి స్నేహభావంతో పనిచేస్తే ప్రయాణికులకు మంచి సేవచేయటానికి,రైళ్లల్లో దోపిడీలను అరికట్టడానికి అవకాశం కలుగుతుందన్నారు. గతంలో కూడా ఇదే విధంగా మంచిగా కొనసాగాలని భవిష్యత్తు లో కూడా ఇదే స్ఫూర్తితో కలిసి మెలిసి పని చేస్తామన్నారు. ప్రతి కుటుంబం సుఖ:సంతోషాలతో ఉండటంతో పాటు రైల్వేల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు.

పోరాటాలకు ప్రేరణగా నూతన సంవత్సర వేడుకలు

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ (ఇబ్రహీంపట్నం) : శ్రామికజన హక్కుల సాధన కోసం సాగే సమైక్యపోరాటాలకు మరింత ప్రేరణ కల్గించే విధంగా 2023 నూతన సంవత్సర వేడుకలను జరుపుకుందామని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీహెచ్.కోటేశ్వరరావు సీపీఐ, వివిధ కార్మిక సంఘాలకు సంబంధించిన నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. 2023 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కోటేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఆదివారం ఇబ్రహీంపట్నంలోని సీపీఐ కార్యాలయానికి వచ్చిన సీపీఐ జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్-సీపీడబ్ల్యూఎస్ వర్కర్స్ యూనియన్, ఎన్టీటీపీఎస్ కార్మికులు, ఉద్యోగులు, ఎపీహెచ్ఎంఈఎల్, కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, హెచ్‌పీసీఎల్ వర్కర్స్ యూనియన్‌లతో పాటు వివిధ ప్రజాసంఘాలకు చెందిన నాయకులు, కార్యకర్తలకు తన తరుపున జిల్లా పార్టీ, ఏఐటీయూసీల తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2023 నూతన సంవత్సరం ం మరింత ఉత్తేజంతో, పట్టుదలతో, వర్గప్రయోజనం కోసం చిత్తశుద్ధితో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. మతోన్మాద బీజేపీ కోరల్లలో నలిగిపోతున్న మనదేశాన్ని, రాజ్యాంగాన్ని, లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన తక్షణ అవశ్యకత మనందరిపై ఉందన్నారు. ఆయా యూనియన్లు విడివిడిగా తెచ్చిన కేక్‌లను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఈ వేడుకల్లో పంచుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల సీనియర్ కార్మిక నాయకులు బి.వి.పూర్ణయ్య, సీహెచ్.సత్యనారాయణ, జి.రాము, శివ, నరసింహారావు, బాబూరావు తదితరులు ఉన్నారు.

యనమలకుదురులో...

విశాలాంధ్ర-విజయవాడ : నూతన సంవత్సరం 2023 కు స్వాగతం పలుకుతూ తాడిగడప మునిసిపల్ పరిధిలోని యనమలకుదురులో సీపీఐ శాఖ ఆధ్వర్యంలో ఆనందోత్సాహాల మధ్య బాలల చేత కేకు కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోతుకూరి అరుణకుమార్ సందేశం ఇచ్చారు. ధరలు పెరుగుదల, నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు, ఆర్థిక సంక్షోభం మతోన్మాదం లేని మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోరాటాలకు సన్నద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి వాటపల్లి ఇజ్రాయిల్ , సహాయ కార్యదర్శి సైకం సుబ్బారావు, నాయకులు సజ్జా కనక మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చలసాని భవన్‌లో ..

21వ డివిజన్ కృష్ణ లంక చలసాని భవన్ నందు నూతన సంవత్సరం సంధర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కామ్రేడ్ దోనెపూడి శంకర్, డివిజన్ కార్యదర్శి ఎం. శ్రీనివాస రావు పాల్గొని డివిజన్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు. స్థానిక పండ్ల వ్యాపారి రమణ రెడ్డి దోనెపూడి శంకర్ చేతులు మీదగా ఆపిల్ పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సభ్యులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-విజయవాడ : నూతన సంవత్సరం 2023కు స్వాగతం పలుకుతూ కొత్త ఏడాదిలో అందరూ బాగుండాలని ఆకాంక్షిస్తూ అంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో ఆదివారం దాసరి భవనంలోని మహిళా సమాఖ్య కార్యాలయం నందు కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ జాతీయ సమితి కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మెత్స దుర్గాభవాని కేక్ కోసి కోశారు.నగర ప్రధాన కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వనజ, దుర్గా భవాని మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉండగా మరో వైపు ఇంట బయటి వివక్షతకు గురవుతూ ఉన్నారని, కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్ బిల్లు కు మాత్రం మోక్షం రాకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర, జిల్లాల నాయకులు పి. రాణి, కొరగంజి దుర్గాంబ, తమ్మిన దుర్గ, ఓర్సు భారతి, దుర్గాసి రమణమ్మ, చింతాడ పార్వతి, అండిమాని నాగమణి, బీసు శాంతమ్మ, డి పుష్పవతి, మూలి ఇందిర, ఆర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

జి. కోటేశ్వరరావుకు ఏఐవైఎఫ్ నేతల శుభాకాంక్షలు

సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావుకు 2023 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేయిస్తున్న నగర ఏఐవైఎఫ్ నగర

నాయకులు బెవర శ్రీనివాసరావు, ఎస్‌కే. అలీ, కాళ్ల విజయ్, పాశం ఆంజనేయులు, లంకే సాయి, ఐ. ఆంజనేయులు, ఎండి ఇక్బాల్, కె .రామానాయుడు తదితరులు.

నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు కోరారు. విజయవాడ హనుమాన్ పేట లోని దాసరి భవన్ లో ఏఐవైఎఫ్ అధ్వర్యంలో నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పించి నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం సాయి కుమార్ , లంకెసాయి, గుజ్జులటబులేష్, జీ రవి, అయ్యప్ప, నాని, పంచదార్ల విశాల్, త్రినాథ్, నాగేంద్ర, బుట్టి తామస్, బి సునీల్, పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-విజయవాడ : నూతన సంవత్సరం 2023కు స్వాగతం పలుకుతూ ఐక్య ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూ) నగర ప్రతినిధి బృందం ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ నగర కార్యదర్శి జీ కోటేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి దోనేపూడి శంకర్‌లతో కెక్ కోయించి, మర్యాద పూర్వకంగా శాలువాలు కప్పి సత్కరించారు. అనంతరం ఎస్‌టీయూ నగర ప్రధాన కార్యదర్శి ఎస్. మస్తాన్ రావు మాట్లాడుతూ ప్రగతిశీల భావాలతో ఉపాధ్యాయులు అందరినీ కలుపుకుని ముందుకు వెళు న్నామని రానున్న రోజుల్లో సంఘం మరింత పటిష్టతకు కృషి చేస్తున్నామని వివరించారు.ఇటీవల జరిగిన మునిసిపల్ సహకార ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ తరుపున సభ్యులుగా ఎన్నికయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బి రాజేష్, కే శివ నాగరాజు,డి అశోక్ కుమార్, ఎమ్ సురేష్,బి హరీష్,వి రవి శంకర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

కలెక్టర్, డీఈఓలను కలిసిన ఎస్టీయూ నాయకులు

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్‌లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ : ఎస్‌టీయూ నాయకులు ఆదివారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, డీఈఓ సి.వి..రేణుకలను వారివారి కార్యాలయాల్లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిచే ఎస్‌టీయూ డైరీ, క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ ఎన్టీఆర్ జిల్లా శాఖ

అధ్యక్షులు వేముల.భిక్షమయ్య, ప్రధాన కార్యదర్శి అనుగ్రహ ప్రసాద్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ కిషోర్, రాష్ట కార్యదర్శి విక్టర్ నగేష్ ,విజయవాడ నగర అధ్యక్షులు కిషోర్ ,విజయవాడ రూరల్ నాయకులు శ్యామ్ ప్రసాద్ , కంచికచర్ల మండలశాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు ,నందిగామ మండల అధ్యక్షులు జిలాని, వీరులపాడు మండల అధ్యక్షుడు శ్రీరామామూర్తి ,ప్రధాన కార్యదర్శి సురేష్, ఆర్థిక కార్యదర్శి బి. సుబ్బారావు ఉన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కార్యాలయాల ఎదుట మండల కేంద్రం తరలింపునకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వీరులపాడు మాజీ సర్పంచ్, సిపిఐ సీనియర్ నాయకుడు వట్టికొండ చంద్రమోహన్ మాట్లాడుతూ వీరులపాడు పూర్తిస్థాయి మండల కేంద్రంగా రూపుదిద్దుకున్న తర్వాత ఇప్పుడు వేరొక చోటకు తరలించడం అవివేకమని అన్నారు. ఆదివారం 17వ రోజు దీక్షలో నారికొండ రమేష్ ,వాసిరెడ్డి సీతారామకృష్ణ, వట్టికొండ రమేష్, చెరుకుపల్లి సుధాకర్ ,కొండవీటి వెంకటేశ్వరావు, గొల్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దివ్యాంగ పిల్లలతో గడపడం సంతోషం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నూతన సంవత్సరంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలతో గడపడం చాలా సంతోషంగా ఉందని పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా విజయవాడ కృష్ణలంకలోని నిర్మలా శిశుభవన్‌లో ఆదివారం పిల్లలతో కేక్ కట్ చేయించి కాసేపు వారితో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సర్వతో ముఖాభివృద్ధికి విద్యాశాఖ, సమగ్ర శిక్షా తరఫున కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాల పిల్లలు ప్రదర్శించిన నృత్యాలను చూసి వారిని అభినందించారు. ప్రవీణ్ ప్రకాశ్‌తో పాటు సమగ్ర శిక్షా ఎస్‌పీడీ బీ.శ్రీనివాసరావు, ఏఎస్పీడీ డాక్టర్ కేవీ.శ్రీనివాసులురెడ్డి, సమగ్ర శిక్షా సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వైఎస్సార్ పింఛను కానుక పథకం కింద ఆదివారం 54వ డివిజన్ వించిపేటలో సచివాలయం కన్వీనర్లు షేక్. అహ్మద్, మెహర్ నీగార్ , ఖాదర్ వలి, వాలంటరీ శిరీషలు పింఛన్లు పంపిణీ చేశారు. ఈనెల 5 వరకు పింఛన్లు పంపిణీ చేయనున్నారు. గతనెల వరకు రూ.2,500 ఉన్న పింఛను సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం రూ.2,750 పెంచింది. పెంచిన సొమ్ముతో అర్హులకు పింఛను అందచేశారు.

జగ్గయ్యపేటలో...

పట్టణంలోని 11వ సచివాలయం 23,24 వార్డులలో పెన్షన్ రూ.2,750 మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర లబ్ధిదారులకు అంద జేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా 2 లక్షల 31 వేల మందికి జగనన్న ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేసింది అని,ఫలితంగా దేశంలో అత్యధికంగా 64 లక్షల మందికి పైగా పెన్షన్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ సాదుపాటి రాజు, వైఎస్ఆర్సిపి నాయకులు దువ్వల రామకృష్ణ, కాశీ కిషోర్, చిరంజీవి కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయిలో...

మండలంలో రూ.2,750 పింఛన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు వేమవరం సొసైటీ అధ్యక్షులు నరమనేని వెంకటేష్ భార్య సౌజన్య వెంకటేష్, దబ్బాకుపల్లిలో సర్పంచ్ నగేష్, మాచినేనిపాలెం, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందించారు.

తిరువూరులో...

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక సొమ్మును ఆదివారం తిరువూరు మండలంలోని లబ్ధిదారులకు వాలంటర్లు బట్వాడా చేశారు. తిరువూరు పట్టణంలో 6వేల మందికి మండలంలోని గ్రామాల్లో మరో 8వేల మంది లబ్ధిదారులకు వృద్ధాప్య, వితంతువు, దివ్యాంగుల పెన్షన్ పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు రూ.2,750 చొప్పున పెన్షన్ సొమ్మును లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. తిరువూరు పట్టణంలో నగర పంచాయతీ ఇన్చార్జి కమిషనర్ వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, మండలంలో ఎంపీడీవో నాగేశ్వరావు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ లు పర్యవేక్షించారు.

మహిళలకు సాధికారికత కల్పిస్తున్న ఎలక్ట్రోస్టీల్

విశాలాంధ్ర-విజయవాడ: డక్టైల్ ఐరన్ పైప్స్ అండ్ ఫిట్టింగ్స్ ఉత్పత్తితో భారతదేశంలోనే అగ్రగామిగా ఉన్న ఎలక్ట్రోస్టీల్ క్యాస్టింగ్స్ లిమిటెడ్ (ఈసీఎల్) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం కింద ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పరిసర గ్రామాల్లో నివసించే మహిళలకు సాధికారికత కల్పించేందుకు, ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రస్తుతం శ్రీకాళహస్తి వర్న్ 100 రోజుల మహిళల కోసం టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్‌లో 100 రోజుల పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. శ్రీకాళహస్తికి చెందిన సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరమ్ సంస్థకు చెందిన వృత్తినిపుణులైన శిక్షకులు మహిళలకు శిక్షణ అందిస్తున్నారు. ఇందులో పాల్గొనే వారు ఎంతో ఆత్మవిశ్వాసం పొందడంతో పాటుగా ఇప్పుడు వారు దుస్తులు కుట్టడం ద్వారా నెలకు రూ.15,000 నుంచి రూ.18,000 దాకా పొందగలుగుతున్నారు.

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన సీపీ కాంతిరాణా

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్) : సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఎన్టీఆర్ జిల్లా సీపీ కాంతిరాణా నూతన సంవత్సరం శుభా కాంక్షలు తెలిపారు. ఆదివారం తాడేపల్లి లోని సీఎం నివాసంలో జగన్మోన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవ త్సరం శుభాక్షాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సరం శుభాక్షాంక్షలు తెలిపారు.

మాతృమూర్తికి ఆశీస్సులు తీసుకున్న కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ జిల్లా అభివృద్ధికి పాటు పడుతూ మరెన్నో ఉన్నత పదవులను ఆదిరోహించి ఆదర్శవంతమైన అధికారిగా పేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావుకు ఆయన మాతృమూర్తి ఎస్. పార్వతి ఆశీస్సులు అందజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం కలెక్టర్ ఆయన నివాసంలో తన మాతృమూర్తి పార్వతి, సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేసి సంవత్సర వేడుకను జరుపుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్‌అజయ్, డీఆర్‌వో కే. మోహన్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ డీవీ.రమణ, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌రావు, డీఆర్‌పీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ. మోహన్‌రావు, డ్వామా పీడీ జె.సునీత, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మేయర్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మికి నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులతో కలసి మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్‌తోపాటు డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్లు మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

మరింత బాధ్యతగా పని చేయాలి : కమిషనర్

నూతన సంవత్సరంలో మరింత భాద్యతగా పని చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. నగర పాలక సంస్థ ఉద్యోగులు, కార్మికులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ పాలక వర్గ ప్రెసిడెంట్ గుంజా అజయ్ కుమార్ కమిషనర్‌చే కేక్ కట్ చేయించారు. జిల్లా జాయింట్ కలెక్టర్

శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక కమిషనర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ కాంట్రాక్టు అసోసియేషన్ సభ్యులు, పురప్రముఖులు కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎన్టీఆర్ జిల్లా డిస్ట్రిక్ట్ కలెక్టర్ చేత అంధ్ర ప్రదేశ్ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ను ఆవిష్కరిం

చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘంరాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జి నాగ సాయి, రాష్ట్ర సెక్రెటరీ కిషోర్, ఎన్టీఆర్ డిస్టిక్అధ్యక్షులు వివి సత్యనారాయణ బాబు, కార్యదర్శి జైపాల్, కోశాధికారి వెంకన్న, విజయవాడ సిటీ అధ్యక్షులు రవీంద్ర, జిల్లా జాయింట్ సెక్రెటరీ కే శ్రీనివాస్, జూన్ సెక్రెటరీ జాన్సన్, విజయవాడ సిటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస, సిటీ జాయింట్ సెక్రెటరీ బ్రహ్మేశ్వరావు, కార్యవర్గం విజయవాడసిటీ కార్యవర్గం పాల్గొన్నారు.

ఇష్టపడి కష్టపడితేనే ఏదైనా సాదించగలం : డీటీసీ పురేంద్ర

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కష్టపడి పని చేసినప్పుడే మనిషి అనుకున్నది ఏదైనా సాధించ గలుగుతాడని, ఇష్టంతో చేసినప్పుడే ఎంతపనైన చాలా చులువుతుందని శాఖపరంగా అప్పగించిన బాధ్యతలను జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు ఇష్టంగా చేసినరోజే శాఖాపరంగా మనందరకు మంచిపేరు వస్తుందని డిటీసీ ఎం.పురేంద్ర అన్నారు. స్థానిక బందర్ రోడ్డులోని డీటీసీ కార్యాలయంలో ఆదివారం జిల్లా రవాణాశాఖాధికారి ఎం.పురేంద్రను జిల్లాకు చెందిన అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగసంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ ఉద్యోగులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో డీటీసీ పాల్గొని, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు ఆర్.జగదేశ్వరరాజు, ఎం.పద్మావతి, టెక్నికల్ అధికారుల సంఘం నాయకులు ఆర్.ప్రవీణ్, నారాయణరాజు, వెంకటేశ్వరరావు, రాంబాబు పాల్గొన్నారు.

రామవరప్పాడులో దారుణం

భార్యభర్తల గొడవ ... అడ్డు వెళ్లిన బామ్మ హత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): విజయవాడ రామవరప్పాడులో దారుణం చోటుచేసుకుంది. భార్యభర్తల గోడవ అడ్డు వెళ్లిన బామ్మను కిరాతకుడు గొంతు కోసి హతమార్చాడు. ఈ దారుణమైన ఘటన ఆదివారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తితే రామవరప్పాడుకు చెందిన మెండే సాయి, భవానీలు భార్యభర్తలు కొన్ని రోజుల క్రితం ఇద్దరికి మనస్పార్ధలు రావడంతో పది రోజుల క్రితం భావానీ భర్త పై 498ఏ కేసు పెట్టింది. అప్పటి నుండి భవానీ రామవరప్పాడు రైవస్ కాలువ సమీపంలోని తన తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఆగ్రహానికి గురైన సాయి కత్తి తీసుకుని ఇంటికి వెళ్లి అందరి పై దాడి చేయబోయాగా పరుగులు తీశారు. భవానీ బామ్మనై సామ్రాజ్యంను గొంతు కోసి హత్య చేశాడు. నూతన సంవత్సరం ఆరంభంలోనే ఈఘటన జరగడం ఆప్రాంతం ఉలిక్కిపడింది. ఘటన సమాచారం అందుకున్న పటమట సీఐ కాశీవిశ్వనాథ్ మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరారైన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. చికెన్ షాపులో పనిచేసే సాయి అక్కడే కత్తి తీసుకుని దాడి చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెయిట్ లిఫ్టర్ కు అభినందన

విశాలాంధ్ర-తిరువూరు: ఎన్టీఆర్ జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన నాగర్జున స్కూలుకు చెందిన విద్యార్థిని వి సువర్ణను నగర పంచాయతీ చైర్పర్సన్ గత్తం కస్తూరిబాయి ఆదివారం అభినందించారు. నగర పంచాయతీ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, సత్యనారాయణ, దుర్గారావు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, పార్టీ నాయకులు గత్తం నాగేశ్వరరావు, బండి అంజి సువర్ణను శాలువాలతో సత్కరించి, జ్ఞాపక బహూకరించారు. నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ నరసింహారావు, అభినందించారు.

ఎమ్మెల్యే రక్షణనిధికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఎ.కొండూరు : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని చీమలపాడు వైసీపీ సీనియర్ నాయకులు మోర్ల సాంబశివరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రాల వెంకట్రావు ఆదివారం తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధిని వల్లూరు పాలెంలోని తన స్వగృహంలో కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టెక్నో స్కైఈస్పోర్ట్స్ కాల్ ఆఫ్ డ్యూటీ మొబైల్ పోవా కప్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రీమియం స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ టెక్నో మొబైల్ ఇప్పుడు దక్షిణాసియాలో అగ్రగామి ఈ-స్పోర్ట్స్ టోర్నమెంట్ నిర్వాహక సంస్థ జెట్ సింథసిస్ స్కైఈస్పోర్ట్స్ భాగస్వామ్యం చేసుకుంది. దీనిలో భాగంగా సంవత్సరం పాటు జరిగే గేమింగ్ టోర్నమెంట్ - కాల్ ఆఫ్ డ్యూటీ మొబైల్ ఇండియా పోవా కప్ నిర్వహించనున్నాయి. అత్యంత ఉత్సాహపూరితమైన రీతిలో కాల్ ఆఫ్ డ్యూటీ మొబైల్ టోర్నమెంట్ ను 2023 సంవత్సరమంతటా నిర్వహించనున్నాయి. ఈ టోర్నమెంట్ సీజన్1లో దేశవ్యాప్తంగా అగ్రగామి టీములు పాల్గొననున్నాయి. ఈ టోర్నమెంట్లను స్కైఈస్పోర్ట్స్ అధికారిక సోషల్ మీడియా ఛానెల్స్ పై ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో ప్రసారం చేయనున్నారు.